

**ఎంవీఆర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది**

తరులు పాల్గొన్నారు. స్థానిక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో పలువురు ప్రముఖులు, గురువులను సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ మాజీ వీసీ జి.నాగేశ్వరరావు, అనకాపల్లి ఎస్పీ బి.లక్ష్మీనారాయణ, మాజీ డీసీపీ ఎ.వి.ఎల్.జగన్నాథరావు,

కళాశాల కరస్పాండెంట్ వి.రామారావు, ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.ఈశ్వరరాజు పాల్గొన్నారు. స్థానిక ఖాద

**Teachers day celebrated in MVR DEGREE COLLEGE dated on 6/9/2022,SAKSHI**



ఎంవీఆర్ ఎగ్జిబిషన్‌లో సర్ సీవీ రామన్ చిత్ర పటానికి
నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి తదితరులు

గాజువాక/అక్కిరెడ్డిపాలెం/అగనంపూడి/పెదగంట్యాడ:
పరిశోధనలతోనే ప్రగతి సాధ్యమని, విద్యార్థులు ఆ దిశగా
కృషి చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. స్థానిక
ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని
ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు సర్ సీవీ
రామన్ జీవితం ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో
ఏయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఇ.వి.బి.రెడ్డి, సంస్థ కరస్పాండెంట్
రామారావు, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, జూనియర్ కళాశాల
ప్రిన్సిపాల్ వై.ఈశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

**SCIENCE EXHIBITION INAUGARATED BY MLA NAGIREDDY GARU DATED ON 1/03/2022,SAKSHI**

# విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

- ఎమ్మెల్యే నాగిరెడ్డి
- గాజువాకలో 9742 మందికి జగనన్న విద్యాదీవెన



**జేవీడీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, కార్పొరేటర్ చందు**

అక్కిరెడ్డిపాలెం: విద్యకు రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బీసీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం జగనన్న విద్యా దీవెన మెగా చెక్‌ను విద్యార్థులకు అందించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన ద్వారా పేద విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. గాజువాకలో 9742 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్పొరేటర్ చందు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఈశ్వరరాజు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

MLA NAGIREDDY HANDING JVD CHECK TO STUDENTS DATED ON 12/08/2022,SAKSHI




INDIAN EXPRESS,21/07/2022

# నైతిక విలువలకు ప్రాధాన్యం




మాట్లాడుతున్న మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకుని జీవితాలను చక్కదిద్దుకోవాలని మానవత స్వచ్ఛంద సంస్థాన్ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి సూచించారు. గాజువాక ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం 'విద్యార్థులు, మానవత విలువలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే మానవీయ విలువలు నేర్పించాలన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ రామారావు, భాజపా నగర ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, ఏయూ ఆచార్యులు ఆర్.సుదర్శనరావు, పరమేశ్వరరావు, రాధా పుష్పవతి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకృష్ణ, ఈశ్వరరాజు, ఎల్లేశ్వరరావు పాల్గొన్నారు.

**SPEECH BY N.RAMACHANDRA REDDY FOUNDER MANAVATHA SWACHANDA SEVA SAMSTHA**
**EENADU, 30/07/2022**

# నూతన విద్యా విధానానికి సంసిద్ధులు కావాలి



కేక్ కట్ చేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వరరావు

గాజువాక : విద్యార్థులు, అధ్యాపకులు నూతన జాతీయ విద్యా విధానానికి సంసిద్ధులు కావాలని ఆంధ్రా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ డి.నాగేశ్వరరావు సూచించారు. స్థానిక ఎంవీఆర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నూతన విద్యా విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ విద్యా విధానంతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.ఎస్.అవధానితోపాటు ఎంవీఆర్ కళాశాల అధ్యాపకులను సత్కరించారు. కళాశాల కరస్పాండెంట్ వి.రామారావు, ప్రిన్సిపల్ ఎ.బాలకృష్ణ పాల్గొన్నారు.

**Teachers day celebrated AT MVR DEGREE COLLEGE dated on 6/9/2021,SAKSHI**

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పాల్గొనాలి

## ప్రజలకు జోనల్ కమిషనర్ శ్రీధర్ విజ్ఞప్తి




మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ శ్రీధర్

**గాజువాక, జనవరి 24:** విశాఖకు స్వచ్ఛతలో ప్రథమ ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జోనల్ కమిషనర్ డి.శ్రీధర్ అన్నారు. గాజువాక ఎంవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. చెత్తా, చెదారం రోడ్డుపై వేయకుండా అందరికీ చెప్పాలన్నారు. బహిరంగ మల విసర్జన చేయరాదని, పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి.రామారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సాంబశివరావు, బాలకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ZONAL COMMISSIONER D. SRIDHAR SPEECH ABOUT SWATCH SURVEKSHANA SURVEY DATED ON 25/01/2020, ANDHRA JYOTHI**

# ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక

గాజువాక: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వచ్చేనెల 10న జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలకు గాజువాక ఎంవీఆర్ కళాశాల బీఎస్సీ మూడో సంవత్సరం విద్యార్థిని వి.రామలక్ష్మి ఎంపికైంది. గురువారం ఏయూలో జరిగిన క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన ఆమెను శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకృష్ణ, పలువురు అధ్యాపకులు అభినందించారు.



రామలక్ష్మిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

**MANAGEMENT CONGRATULATING THE WINNER OF 10K RUN DATED ON 7/09/2019,EENADU**

# క్రమశిక్షణ, అంకితభావంతోనే ఉన్నతశిఖరాలకు చేరగలం




గాజువాక, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఉన్నత ఆశయసాధనకు విద్యార్థిదశనుంచి క్రమశిక్షణ ,అంకితబావంతో ముందుకుసాగాలని ఏపిఛాంబర్స్ ఆఫ్‌కామర్స్ చైర్మన్, శ్రావణిషిప్పింగ్ అధినేత జి.సాంబశివరావు పిలుపు నిచ్చారు. స్థానిక నడుపూరు, గాజువాకలోనున్న ఎంవిఆర్ డిగ్రీ.పిజీ కళాశాలలో బుధవారం జరిగిన ఫ్రెషర్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉన్నత ఆశయాలను కలలు కనడంకన్న వాటిని సాధించేదిశగా అడుగులు వేయాలన్నారు. కళాశాలలోని లేబరేటరీస్‌లనుసందర్శించి యాజమాన్యం సమకూర్చుతున్న అవకాశాలను,విద్యాబోధనను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనిషి జీవితంలో సమయం చాలాముఖ్యమన్నారు. తల్లిదండ్రుల కలను సాకారం చేయడానికి కృషి చేయడంతో పాటు కళాశాలలకు మంచి గుర్తింపును తీసుకు రావాలన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జె.సుబ్బారావు మాట్లాడుతూ కృషి పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను అదికమించగలమన్నారు. మరోఅతిథిగాపాల్గొన్న ఏయు డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొ.వైఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆలోచనలు అవధులేనట్లుగా ఉండాలన్నారు. జాబ్‌స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలని హితవుపలికారు. కళాశాల కరస్పాండెంట్ డా॥ వి.రామారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా॥ ఎ.బాలకృష్ణ,వై.ఈశ్వరరాజు, ఎస్వీకృష్ణ,టి.ఎల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**FRESHERS DAY CELEBRATED AT MVR DEGREE COLLEGE DATED ON 26/09/2019 ,VARTHA**

గాజువాకటౌన్,/ అక్కిరెడ్డిపాలెం, సెప్టెంబరు 5: ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైన దని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. గాజువాక ఎంవీఆర్ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని రాణించాలని కోరారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాగితే అద్భుత ఫలితాలు సాధ్యమన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రొఫెసర్ వైఎల్ఎన్.నాయుడును సత్కరించారు. కళాశాల ఛైర్మన్ ఎం.వెంకటరావు, కరస్పాండెంట్ వి.రామారావు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎ.బాలకృష్ణ, వై.ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్స్ వై.కృష్ణ, ఎల్లేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- పాఠశాలల్లో పండుగ వాతావరణం
- టీచర్లకు సన్మానాలు
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

ఉపాధ్యాయ వృత్తిని సామాజిక సేవగా భావించే వారికి గుర్తింపు లభిస్తుందని అక్కిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్ఎం.అవమానిని అన్నారు. పాఠశాలలో గురువారం జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా పదవీ విరమణ చేసిన సాహిద్‌బాను, సావిత్రీదేవి, అన్నమ్మలను సత్కరించారు. సంధ్రాన నూకరాజు, బొడ్డు రమణ, ఉపాధ్యాయులు రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ద్రోణంరాజు, నాగిరెడ్డి

**Teachers day celebrated at MVR DEGREE COLLEGE dated on 6/9/2019,Andhra Jyothi**

# రక్తదానంతో ప్రాణదానం



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న జడ్సీ శ్రీధర్, కరస్పాండెంట్ వి.రామారావు

**గాజువాకటౌన్, డిసెంబరు 14:** రక్తదానంతో ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడవచ్చునని జోనల్ కమిషనర్ శ్రీధర్, కరస్పాండెంట్ వి.రామారావు అన్నారు. గాజువాక ఎంవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ హరనాథరావు, ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్వీ కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

**BLOOD DONATION CAMP CONDUCTED BY THE MVR DEGREE COLLEGE DATED ON 15/12/2019,ANDHRA JYOTHI**

# ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి - ఇగ్నో రీజినల్ డైరెక్టర్ రాజారావు

గాజువాక, జూన్ 7, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, తల్లిదండ్రులతరువాత ఆదర్శమైన వ్యక్తులు కూడా వారేనని ఇగ్నో రీజనల్ డైరెక్టర్ డా॥ఎస్.రాజారావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రామినగరలోగల ఎం.వి.ఆర్.డిగ్రీ, పిజీ కళాశాలలో రెండురోజులపాటు జరగనున్న ఫాకల్టీ ఓరియెంటేషన్ ప్రోగ్రాంకి రీజనల్ డైరక్టర్ రాజారావు ముఖ్యఅతిధిగా పాల్గొని కళాశాల కరస్పాండెంట్ రామారావుతో కలిసి ప్రారంభించారు. ముఖ్యఅతిదిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి వెన్నుముక లాంటివారన్నారు. పిల్లలకు తల్లిదండ్రుల తరువాత ఆదర్శమైన వ్యక్తులు ఉపాధ్యాయులేనన్నారు. పిల్లలకు తొలి జ్ఞాన పసరు ఉపాధ్యాయులదేనన్నారు. అటువంటి ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నూతన విధానాలను అలవరచుకోవాలన్నారు. విద్యార్థులలో దాగి ఉంటే సృజనాత్మకత, మేధస్సు, ప్రతిభను గుర్తించి తగినట్లు బోధనందజేయాలని సూచించారు. మరో అతిదిగా పాల్గొన్న ఏయు డిపార్టుమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విశ్రాంత ఆచార్యులు ప్రో.కె.పి.సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు విద్యాబోధన కూడా మారాలన్నారు. ప్రొ.ఎంఎస్ఆర్ శర్మ మాట్లాడుతూ సృజనాత్మకత, నూతన విధానాలను ఆపాదించుకుంటూ ఉపాధ్యాయులు బోదన చేయాలని హితవు పలికారు. కరస్పాండెంట్ డా॥ వి.రామారావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల ఐక్యూకు అనుగుణంగా విద్యను బోదిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ ఫలిత సాధనలో తాము ముందుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీవీఎ హైస్కూల్ పిజీటి వివి జానకీరామ్, ఎంవిఆర్ కళాశాల ప్రిన్సిపా డా॥ఎ.బాలకృష్ణ, డా॥ఎస్వీకృష్ణ, వై.ఈశ్వరరాజు, టి.ఎల్లేశ్వరరా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో ప్రసంగిస్తున్న దృశ్యం

**FACULTY ORIENTATION PROGRAMME CONDUCTED BY THE MVR DEGREE & PG COLLEGE DATED ON 8/06/2019 ,VARTHA**

# ఘనంగా రామానుజన్ జయంతి



సిఎన్ రావును సత్కరిస్తున్న ఎంవిఆర్ కరస్పాండెంట్ డా॥వి.రామారావు

గాజువాక, డిసెంబర్22, ప్రభాతవార్త

ప్రముఖ గణిత శాస్త్రవేత్త సర్ శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని శనివారం స్థానిక ఎంవిఆర్ డిగ్రీ,పిజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ డా॥ వి.రామారావు అధ్యక్షతవహించి ప్రసంగించారు. విద్యార్థులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాని పిలుపు నిచ్చారు. ముఖ్యఅతిదిగా పాల్గొన్న ప్రముఖ గణిత ఆచార్యులు సి.ఎన్.రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులే దేశానికి అభివృద్ధి సూచికలన్నారు. రామానుజన్ సంఖ్యగా పిలవబడే 1729 ప్రాముఖ్యతను ఆయన వివరించారు.నేటి యువత పట్టుదలతో కృషి చేసి అనితరసాధ్యమైన వాటిని సాధించాలన్నారు. లెక్కల్లో ఎవరయితే విజయవంతం కాగలరో అటువంటి విద్యార్థులు ఏరంగంలోనైనా రాణించగలరన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఏ.బాలకృష్ణ.వై. ఈశ్వరరాజు, వైస్‌ప్రిన్సిపాల్ డా॥ ఎస్వీకృష్ణ, గణిత విభాగాధిపతి రామసన్యాసిరావు ,విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**MATHEMATICS DAY CELEBRATED BY THE MVR DEGREE & PG COLLEGE DATED ON 23/12/2018,VARTHA**

## గాజువాక ఎంవీఆర్ కళాశాలలో

గాజువాకటౌన్, సెప్టెంబరు 5: ఎంవీఆర్ కళాశాలలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వైవీ అనూరాధ, జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి వై.సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కరస్పాండెంట్ వి. రామారావు పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలోసమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ఉపాధ్యాయులను సత్కరించారు. అప్పారావు, రామారావు, రెడ్డి, పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ డీఏవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ జీఆర్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



కార్యక్రమం ప్రారంభిస్తున్న మాజీ ప్రధాన కార్యదర్శి

**Teachers day celebrated at MVR DEGREE COLLEGE dated on 6/9/2018,SAKSHI**

# ఎంవీఆర్ ఉపాధ్యాయులకు పునశ్చరణ తరగతులు




అతిథులను సత్కరిస్తున్న వి.రామారావు

గాజువాక: అధ్యాపకులకు ఎంవీఆర్ విద్యా సంస్థలు నిర్వహిస్తున్న పునశ్చరణ తరగతులు రెండో రోజైన మంగళవారం కూడా విజయవంతంగా కొనసాగాయి. ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కాలేజీలో నిర్వహిస్తున్న ఈ తరగతులకు కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయనగరం ఎంఆర్ కాలేజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.ఎస్.ఆర్.శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థుల నడవడిక ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వై.ఈశ్వరరాజు, డి.కనకవల్లీ, వి.ఎ.కామేశ్వరరావు, జి.రవికుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ ఎ.బాలకృష్ణ, వై.ఈశ్వరరావు, టి.ఎల్లేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

Faculty orientation programme at MVR DEGREE COLLEGE DATED ON 6/06/2018,SAKSHI

# పీజీ సెట్‌లో ఫస్ట్ ర్యాంక్




గీతను అభినందిస్తున్న ఎంవీఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం

అక్కిరెడ్డిపాలెం (గాజువాక): స్థానిక ఎంవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని వి.గీత ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన పీజీ సెట్ – 2018లో స్టాటస్టిక్ విభాగంలో 1వ ర్యాంకు సాధించింది. ఆమె తండ్రి సూర్య నారాయణ ఓ కాంట్రాక్టర్ వద్ద చిరుద్యోగి. పిల్లలకు ఉత్తమమైన చదువులు అందించి.. ఉన్నత స్థానంలో నిలపాలన్న తల్లిదండ్రుల ఆశలను నిజం చేసే దిశగా కృషి చేస్తున్న గీతను అందరూ అభినందిస్తున్నారు. బుధవారం ఆమెను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామకృష్ణ, వై.ఈశ్వరరాజు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది సత్కరించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోద్బలం, కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించానన్నారు. స్టాటస్టిక్ విభాగంలో చాలా తక్కువమంది చదువుతుంటారని, తనకు ఆ సబ్జెక్ట్ అంటే చాలా ఇష్టమని చెప్పింది. భవిష్యత్తులో స్టాటస్టిక్స్‌లో తన ప్రతిభను కనబరచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆశిస్తున్నానన్నారు.

**MANAGEMENT CONGRATULATING STATITICS STUDENT V.GEETHA FOR SECURING 1ST RANK AT ANU ENTRANCE EXAM DATED ON 10/05/2018,SAKSHI**

సాక్షి 7
విశాఖ సిటీ | శనివారం | మార్చి | 10 | 2018

# అన్ని రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలి

గాజువాక: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, లక్ష్య చేధనలో ఎంతో శ్రమించాలని గాజువాక జోనల్ కమిషనర్ వి.చక్రధర్‌రావు అన్నారు. గాజువాక ఎంవీఆర్ పీజీ కళాశాలలో ఫేర్‌వేల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన వారికి, అపజయం పొందిన వారికి 24 గంటల సమయం మాత్రమే ఉంటుందన్నారు. విజయం కోసం శ్రమించాలని హితవు పలికారు. జీవితంలో చదువు ఒక్కటే కాదని, వ్యక్తిత్వం చాలా ముఖ్యమన్నారు. దేశ భవిష్యత్ నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెడ్సీని కళాశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ వి.రామారావు, ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై.ఈశ్వరరాజు, ఎస్.వి.కృష్ణ, టి.ఏల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జెడ్సీ చక్రధర్‌రావును సత్కరిస్తున్న ఎంవీఆర్ కళాశాల యాజమాన్యం

**FAREWELL TO THE SENIORS WAS GIVEN ALSO ZONAL COMMISSIONER V . CHAKRADHAR WAS FELICIDATED ON THE OCCASION DATED ON 10/03/2018,SAKSHI**

# ఎంవిఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

గాజువాక, జనవరి 10, ప్రభాతవార్త

స్థానిక ఎంవిఆర్ డిగ్రీ, పిజీ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎంవిఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎం.వెంకటరావు ముఖ్యఅతిదిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడంద్వారా మరొకరికి ప్రాణందానం చేసినవారిమవుతామన్నారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుకున్న విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలుతీసుకు రావాలని హితవు పలికారు. ఎంవిఆర్ కళాశాల ప్రతి ఏడాది ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. కళాశాల కరస్పాం డెంట్ డా॥ వి.రామారావు మాట్లాడుతూ గత26ఏళ్ళుగా సామాజిక సేవలం దించడమే కాకుండా వైద్య. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఐపిఎస్ భాగ్యలక్ష్మి, మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా సమాజానికి ఏవిధంగా దోహదపడు తున్నామన్న అంశాలను వివరించారు. ఎఎస్‌రాజా బ్లడ్ బ్యాంక్ డైరక్టర్ డా॥సుగంధి, ఎంవిఆర్ ప్రిన్సిపాల్స్ ఎన్ఎస్ఎస్ అధికారులు డా॥ ఎ.బాలకృష్ణ, డా॥ ఎస్వీకృష్ణ, జూ.క.ప్రిన్సిపాల్ వైఈశ్వరరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 90 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.




రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంవిఆర్ విద్యాసంస్థల చైర్మన్

**BLOOD DONATION CAMP CONDUCTED BY THE MVR DEGREE COLLEGE DATED ON 11/01/2018,VARTHA**

# ఎంవీఆర్ విద్యార్థుల రక్తదానం

గాజువాక: స్థానిక ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు బుధవారం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 19వ వార్షిక రక్తదాన శిబిరంలో 100 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్టు కళాశాల కరస్పాండెంట్ వి.రామా రావు తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడంతోపాటు తమ స్నేహితులను కూడా రక్తదానానికి ప్రేరేపించాలన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

12 శాతం రక్తం ఉన్న పురుషులతోపాటు అంతకంటే తక్కువ రక్తం ఉన్న మహిళలను కూడా రక్తదానం చేయడానికి అనుమతించాలన్నారు. దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం పౌరుల బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంకు ప్రతినిధి డాక్టర్ రాధారాణి, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కృష్ణ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరాజు పాల్గొన్నారు.

**BLOOD DONATION CAMP CONDUCTED BY THE MVR DEGREE COLLEGE DATED ON 26/01/2017,SAKSHI**

# 'ఆలిండియా వర్సిటీ రన్నింగ్' పోటీలకు ఎంవీఆర్ విద్యార్థిని ఎంపిక

గాజువాక: స్థానిక ఎంవీఆర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న వి.రామలక్ష్మి అనే విద్యార్థిని ఆలిండియా యూనివర్సిటీ క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలకు ఎంపికైంది. కర్నాటకలోని విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఈ నెల 30న జరగనున్న పోటీలకు ఆమె హాజరుకానుంది. ఆంధ్రా యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించిన క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపికైనట్టు కళాశాల కరస్పాండెంట్ వి.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామలక్ష్మిని ఆయన అభినందించారు.



మెడల్ చూపిస్తున్న రామలక్ష్మితో కరస్పాండెంట్ రామారావు

**V.RAMA LAKSHMI WHO WON GOLD MEDAL WAS CONGRATULATED BY Dr.V.RAMA RAO DATED ON 05/10/2017,SAKSHI**




మాజీ వీసీ సుబ్రహ్మణ్యాన్ని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ మాధవ్, రామారావు

గాజువాక, న్యూస్‌టుడే : సమాజాన్ని సంస్కరించడంలో ఉపాధ్యాయులు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అన్నారు. గాజువాక ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గీతం మాజీ వీసీ జి.సుబ్రహ్మణ్యం, ఏయూ మాజీ రిజిస్ట్రార్ ఏవీ ప్రసాదరావును ఘనంగా సత్కరించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ బాలకృష్ణ, ఈశ్వరరాజు, డాక్టర్ ఎస్వీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**Teachers day celebrated at MVR DEGREE COLLEGE dated on 6/9/2017,EENADU**

# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 44 మంది ఎంపిక



ఎంపిక పత్రాలతో విద్యార్థులు

గాజువాక: కాన్సెంట్రిక్స్‌లోని అంతర్జాతీయ సాధారణ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన 44 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కాన్సెంట్రిక్స్ ఆధ్వర్యంలో ఉన్న బ్యాంకు, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్, ఇన్సూరెన్స్, టూరిజం, ట్రాన్స్‌పోర్టు వంటి సంస్థల్లో ఎంపికైనట్టు కళాశాల కరస్పాండెంట్ వి.రామారావు తెలిపారు. ఎంపిక పత్రాలను సోమవారం అందజేసి అభినందించారు. ప్రిన్సిపల్ ఎ.బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ఈశ్వరరాజు పాల్గొన్నారు.

**CAMPUS DRIVE TO PLACE AT MVR DEGREE COLLEGE Dr.V.RAMA RAO ,Dr.S.V.KRISHNA WITH THE STUDENTS WHO GOT PLACED DATED ON 22/11/2016,SAKSHI**

# 'ఎంవిఆర్'లో ఇ-లెర్నింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-గాజువాక

గాజువాక శ్రామికనగర్‌లో ఎంవిఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా జివిఎంసి ఆధ్వర్యాన ఇ-లెర్నింగ్ కోర్సులపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గాజువాక జోనల్ కమిషనర్ బివి.రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కోర్సుల ప్రాధాన్యత, విద్యార్థులు నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు. డాక్టర్ ఉదయ్‌సింగ్ ఈ ప్రోగ్రాం గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఇ-లెర్నింగ్‌లో 28 కోర్సులున్నాయని, వీటిని స్వచ్ఛభారత్ అర్బన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. వెబ్‌సైట్‌లోని సమాచారాన్ని యువత, ప్రజలు చదివి అవగాహన పెంచుకొని వాటిల్లో ఉన్న ప్రశ్నలకు సమాధానాలివ్వాలని కోరారు. అలా ఐదారు కోర్సులలో సమాధానాలు నింపిన వారికి ఇ-సర్టిఫికేట్ వస్తుందన్నారు. ఇ-సర్టిఫికేట్లు ఎన్ని ఎక్కువ అందుకొంటే అంత పెద్దర్యాంకు, మార్కులు వస్తాయని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవార్డుకు ఇది ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై.ఈశ్వరరాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇ-లెర్నింగ్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

E- Learning.

**AWARENESS PROGRAMME ON E-LEARNING TOOK PLACE AT MVR DEGREE COLLEGE , ZONAL COMMISSIONER G.V.RAMANA WAS THE GUEST SPEAKER DATED ON 29/11/2016,PRAJA SAKTHI**

# టెక్నాలజీని మానవాభివృద్ధికే వాడాలి

ప్రజాశక్తి-గాజువాక

టెక్నాలజీని మానవాభివృద్ధికే వాడాలి తప్ప విధ్వంసానికి కాదని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పిఎస్.అవధాని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో వచ్చే నూతన పోకడలపై శనివారం గాజువాక ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైనందిన జీవితంలో కంప్యూటర్ ఒక భాగమైందని, ప్రతి దాని గురించి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. కంప్యూటర్ పుట్టు పూర్వోత్తరాలను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. సాఫ్ట్‌వేర్‌కు, హార్డ్‌వేర్‌కు మధ్య ఉన్న తేడాను ఉదాహరణతో వివరించారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఒకటే విద్యార్థులకు సరిపోదని, నైపుణ్యం తప్పనిసరన్నారు. ఐటి రంగంలో కూడా భారతదేశం ఎంతో పురోగతి సాగించిందన్నారు. టెక్నాలజీ ఎంత పెరిగినప్పటికీ మానవ విలువలు మర్చిపోకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకున్నట్లైతే మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి.రామారావు, ప్రిన్సిపల్ ఎ.బాలకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై.ఈశ్వరరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వి.కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిఎస్ అవధాని

**SEMINAR ON INFORMATION TECHNOLOGY ,LECTURE GIVEN BY P.S.AVDHANI ,PRINCIPAL AU ENGINEERING COLLEGE DATED ON 7/08/2016,PRAJA SAKTHI**

# ముగిసిన ఎన్‌సీసీ వార్షిక శిబిరం

**గాజువాక, న్యూస్‌టుడే:** గత వారం రోజులుగా ఎంవీఆర్ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న నావల్ పరేడ్ ఐదో సంయుక్త వార్షిక శిక్షణ శిబిరాలు ఘనంగా ముగిశాయి. క్యాంప్ కమాండెంట్ సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ సంజీవ్, కల్నల్ ఏపీరాయ్, కళాశాల కరస్పాండెట్ డాక్టర్ సి.రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకృష్ణలు శిబిరంలో పాల్గొని క్యాడెట్లకు పలు సూచనలిచ్చారు. అక్టోబర్‌లో కర్ణాటక రాష్ట్రంలో జరిగే ఆలిండియా నవ సైనిక్ క్యాంపు-2016కు వెళ్లే అభ్యర్థులకు ఈ శిబిరం ఎంతో దోహదపడుతుందన్నారు. మొత్తం 582మంది క్యాడెట్లు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ క్యాడెట్లకు పతకాలను అందజేశారు. కళాశాల ప్రతినిధులు ఈశ్వరరాజు, డాక్టర్ కృష్ణ, ఎల్లేశ్వరరావు, టి.సుధ తదితరులు పాల్గొన్నారు.




శిబిరంలో కేడెట్లకు పతకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ బాలకృష్ణ, తదితరులు

**NCC CADETS WHO TOOK PART IN NAVEL PARADE WHERE CONGRATULATED BY THE PRINCIPAL MVR DEGREE COLLEGE ,GAJUWAKA DATED ON 9/09/2016,EENADU**